
# అన్వేషణ



— కె.కె. రఘునందన

నన్ను కామధేనువంటారు. అది కొన్ని యుగాల క్రితం మాట. ఇప్పుడు మనుజుల కోరికలు తీర్చే శక్తి నాలో శూన్యం. కేవలం పాలిస్తాను. అందుకే మేత పెట్టి నన్ను పాలిస్తున్నారు. నేనెక్కడ పుట్టానో, ఎవరికి పుట్టానో నాకు గుర్తులేదు. ఊహకొచ్చేసరికే నన్ను కన్న అమ్మ ఒట్టిపోయిందని కాబోలు సంతకు తోలారు.

అప్పటినుండీ అమ్మ నా చూపుకందలేదు.

ప్రస్తుత నివాసం సుబ్బారాయుడింట్లో ... అతగాడికి వందెకరాల మాగాణి ... మామిడి తోటలు ... ఊరి మోతుబరే కాదు. ప్రెసిడెంట్‌గిరీ చలాయిస్తున్నాడు. ఇంతకాలంగా అతడాడిందే మాటగా చెల్లుతూంది. ఈ మధ్యనీమధ్య ప్రాంతీయ పార్టీ పేరుమీద పడమట నుండి వచ్చిన దొర సుబ్బారాయుడిమీద తిరుగుబాటు చేస్తున్నాడు.

రోజూ అర్థరాత్రి దాటేదాకా ఎవరెవరో సుబ్బారాయుడు గడపత్రొక్కేవారు. ఏవేవో మంతనాలు సాగేవి. ఒక్కోసారి గట్టిగట్టి అరుపులు వినిపించేవి.

కొన్ని కొన్ని సందర్భాలలో సీమసరుకు విష్కొని లాగించేవారు. సుబ్బారాయుడి కౌగిట్లో నలగటానికి పెరట్లోంచి కన్నెపిల్లల సరఫరా సాగేది.

ఎవరెలా పోతే నాకేల ...?

నేను తొలిచూరునని జాగ్రత్తగా మేపుతున్నారు. పట్నం నుండి మేలైన దాణాలు తెప్పించి పెడుతున్నారు. కానీ, నాక్కావలసింది మాత్రం వాళ్ళు పెట్టడంలేదు. ఏరోజుకారోజు నా మేతలో అది వుంటుందని కొండంత ఆశతో ఎదురుచూపు!

ఏం చేస్తాం? వాళ్ళు పెట్టిందే పంచభక్ష్యపరమాన్నం!


ప్రతిరోజూ యథాప్రకారం నన్ను కాపరికి వదిలేవారు. వాడు మందలోకి నన్ను తోలుకుని వెళ్ళేవాడు. అయితే నా చూపులన్నీ నాక్కావలసిన మేతకోసం ... కానీ హుళక్కి!!

కాపరి తెలివైనవాడు. కొండల్లోకి మమ్మల్ని తోలేసి, తనేమో ఏ చెట్టుక్రిందో చతికిలపడతాడు. లేకుంటే కోతికొమ్మచ్చి ఆడతాడు.

అందుకే ఓ రోజు వాడి కళ్ళబడకుండా తప్పించుకుని ముందుకు సాగాను. నా వెతుకులాటలో నేను కోరింది ఎక్కడా సాక్షాత్కరించలేదు. గుండెనిండా నిరాశే! మరల మందలోకి దూరాను.

ఆరోజు రాత్రి రాయుడు ఏదో తీవ్రమైన మంత్రాంగం వేస్తున్నాడు. అసలే ఎన్నికల రోజులు. ప్రత్యర్థి దొరతో ఏ విధంగా కయ్యానికి కాలుదువ్వాలని పంతంగా వున్నాడు.

చివరికి అయ్యగారికి చక్కని అవకాశం చిక్కింది. మర్నాడు ఎప్పటిమాదిరి కాపరితో మేతకు వెళ్ళా ... వాడేమో నన్ను వరి కుప్పలపైకి వదిలాడు. కొండకు తోలటం




మంత్రిగారు తన పి.ఏ. మీద విరుచుకుపడుతున్నారు.
"సభకు జనం తోలుకురావడానికి విన్నవే కదయ్యా నీకు డబ్బిచ్చింది. మళ్ళీ డబ్బు టూవాలంటూ వచ్చావేమిటి?"
"మీకు అందిన హవాలా ముడుపుల్లో వాళ్ళకీ వాటా కావాలట సార్. ఆ డబ్బు ఇవ్వకపోతే లారీలు ఎక్కమంటున్నారు."

– కె. రామకృష్ణ

బద్ధకం కాబోలుననుకున్నాను. కాని అంతలోనే ఇద్దరు మొరటువాళ్ళు నన్ను బంధించి ఈడ్చుకెళ్ళారు. కాపరి వుడాయించాడు. నేనేమో ఒంటరిగా వాళ్ళు మాట్లాడుకునేదాకా వాళ్ళు దొర మనుషులనీ, అవి నూర్చుకి పెట్టుకున్న వరికుప్పలనీ తెలియలేదు.

ఇంకేముంది నన్నిష్టం వచ్చినట్లు చావబాదారు.

"నీయమ్మ సచ్చినాడికింకా పొగరు తగ్గినట్లు లేదు. ఎదవనాయాల ఎలా తగూతెద్దామాని సూత్తున్నాడు. కుత్తుకుల్తెగుతాయని తెల్వదు" రెచ్చిపోయాడు దొర.

అసలే రాయుడికీ దొరకీ పగలూ ప్రతీకారాలూను. ఎప్పట్నించో దెబ్బతీద్దామని చూస్తున్న దొరకిది అదను. రచ్చబండ దగ్గర జనం జమయినారు. ఏంజరిగిందో ఓ అరగంటలో ... హాహాకారాలు ... అరుపులు ... కేకలు ... బడితెలు పట్టుకుని జనం పరుగులు ...

ఇరువర్గాలు ... రక్తాలోడుతూ ...

పోలీసు జీపు వచ్చింది. దొరను, రాయుడును కాక వారి అనుచరులను జీపెక్కించారు. అదే వింత.

ఆ ఊరి ఆచారం ప్రకారం పశువు ఎవరి పొలంలోకి పోయి పాడుచేసినా – ఆ పశువును నలుగురిలో వేలం వేయాల్సిందే.

ఆ వేలంలో ఇరువర్గాలు పాల్గొనకుండా – ఇతరులకే అర్హత దక్కుతుంది.

అలా అర్హమైనవారిలో ప్రక్కవూరి పంతులమ్మకి వేలం వెళ్ళింది.

రెండువేల పాట

** ** ** ** **

ప్రస్తుతం నా యజమాని పంతులమ్మ.

ఆవిడ పాడి పశువులు పెట్టుకుని వ్యాపారం చేస్తోంది. నాతోపాటు అక్కడ మరో పది మంది సహవాసులు.

ఎప్పటిలాగే నా వేట – ఎదురుచూపు మామూలే!

ఉలవలు వుడకబెట్టి పెట్టారు. మినుములు రుబ్బారు. వరిగడ్డి వేశారు. అన్నీ బాగానే వున్నాయి.

మరి నేను కోరుకున్నది వీరివద్ద కూడా లేదే ప్చ్ మానిందే మందు ... దొరికిందే మేత అన్నారు.

ఒకరోజు రాత్రి పంతులమ్మ కేకలు పెద్దగా వినిపిస్తున్నాయి.

"ఏమే సిగ్గూలజ్జా లేదే! నన్నెదిరించేపాటి దానివైనావుటే ముష్టిముండా. ఏ క్షణాన ఈ గడపలో నీ ఇనుప పాదం మోపావో నాశనం చేశావు కదే. మా అయన్ని పొట్టన పెట్టుకున్నావుకదే. నా దగ్గర అణిగిమణిగి వుండకపోతే నీ తాట ఒలుస్తా. ఆవుల దగ్గర పేడతీసి పిడకలు పెట్టాలని రోజూ బొట్టు పెట్టాలా" ఛీత్కారంగా దూషిస్తోంది.

"మామగారి చావుకి నేనెలా కారణం. ప్రతి సారీ ఇదే తిట్టు" కోడలు సత్యవతి ఏడుపు.

ఆ ఇంట్లో కోడలి రాక, మామగారి పోక ఒకేక్షణంలో జరిగాయట. అది వారిరువురి మధ్య ద్వేషానికి దారితీసింది. ఆ కక్షతో పశువుల కొట్టాల్లో పని యావత్తూ సత్యవతి మీదే పులిమేవారు.

పాపం తొలికూత తోనే లేచేది. అన్నింటికీ దాణాలు పెట్టేది. కానీ నాక్కావలసినది మాత్రం ఆమె పెట్టేవాటిలో లేకపోవటం చికాకనిపించేది.

మా గొడ్లచాకిరీ ఇంత చేసినప్పటికీ సత్యవతిపై దురభిప్రాయం మాత్రం మాసిపోలేదు. మాటిమాటికీ కోడలి వంశాన్ని అటేడు తరాలు – ఇటేడు తరాలు ఘూర్వారబట్టేది పంతులమ్మ.

ఒక్కోక్కప్పుడు భరించలేని వేదన ఆమెను చుట్టుముడితే కళ్ళంట నీరు పెట్టుకునేది.


స్థాపితం : 1983

# వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్

(CBSE - ఇంగ్లీషు మీడియం)
వివేకానందపురి, కరీంనగర్-505 002 (ఆం.ప్ర.)
ఫోన్: 42768, 42769; ఏరియా కోడ్: 08722

మీ చిన్నారుల సమగ్ర విద్యాభివృద్ధికి, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అంకితమైన సంస్థ

- ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాల ప్రాంగణం.
- సుశిక్షితులైన, అనుభవజ్ఞులైన, అంకితభావం గల అధ్యాపక వర్గం.
- బాల బాలికలకు డే-కమ్-రెసిడెన్షియల్ పాఠశాల.



- సమతుల పౌష్టికాహారంతో హాస్టల్ వసతి.
- హాస్టల్ విద్యార్థులకు అదనపు శిక్షణ.
- చక్కని లైబ్రరీ మరియు ఉత్తమ స్థాయి లేబొరేటరీలు.



- దృశ్య శ్రవణ పరికరాలు, కంప్యూటర్ల సహాయంతో విద్యాబోధన.
- వ్యక్తిగత శ్రద్ధకై ప్రతి తరగతిలో పరిమిత సంఖ్యలో విద్యార్థులు.
- ప్రతి ఏటా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత.
- పాఠ్యాంశాలకు మరియు క్రీడలు, సాహితీ సాంస్కృతిక అంశాలకు సమాన ప్రాధాన్యత.



- డే స్కాలర్స్‌కు స్కూల్ బస్ సౌకర్యం.

1996-97 రిజిస్ట్రేషన్లు / అడ్మిషన్లు ప్రారంభమయినాయి

ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారాలను వ్యక్తిగతంగా రూ. 50/-, లేదా పోస్ట్ ద్వారా రూ. 60/- చెల్లించి పొందవచ్చును.
విదేశీయులైతే 10 US డాలర్లు చెల్లించవలెను.

రిజిస్ట్రేషన్లకు ఆఖరు తేది 30-4-1996

డా. వి. కొండలరావు
గౌరవ ఛైర్మన్-అడ్వయిజరీ కమిటీ

డా. పి. సుధాకర రావు
ఛైర్మన్-మేనేజింగ్ కమిటీ

ఆర్.వి.కె. రామశాస్త్రి
ప్రిన్సిపాల్

Niha

సమగ్రమైన విద్యతో సంపూర్ణ వికాసం !

## "షారూక్ షాక్"

ప్రస్తుతం షారూక్‌ఖాన్ తన శరీర సౌష్ఠవ నిర్మాణ కార్యక్రమంలో తలమునకలుగా వున్నాడు. ఆరాతీయుగా తెలిసిన వాస్తవాలు ఏమనగా తన ప్రొఫెషనల్ రైవల్స్ ముగ్గురు మూలపడ్డారని, ఇక తానే తిరుగులేని కథా నాయకుడినని మురిసిపోతున్నట్టు తెలిసింది. షారూక్ దృష్టిలోని ఆ ముగ్గురు దురదృష్ట వంతులు "సునీల్ శెట్టి, అక్షయకుమార్, అజయ్‌దేవగన్". కారణాలు అడగగా సునీ ల్‌షెట్టి రిటైర్ అవబోతున్నట్టు, వెన్నునొప్పి కారణంగా అక్షయకుమార్ తప్పుకోవడం, ఇక అజయ్ దేవగన్ కాజోల్‌తో ప్రేమలో మునిగి పోవడంగా చూపించాడు. వాళ్ళ భవితవ్యానికి తెర పడినట్టే కాబట్టి నిర్మాతల దృష్టి ఖచ్చి



తంగా తనవైపే అని ధీమాగా తన కండలు చూసుకుంటూ చెప్పాడు. షారూక్ ఇచ్చిన ఈ షాక్‌కి ఆ ముగ్గురు మొనగాళ్ళ ప్రతిస్పందన ఎలా వుంటుందో వేచిచూద్దాం.

—ఫణిమోహన్

నాకెంత బాధనిపించేదో.

ఒకరోజు పంతులమ్మ పిండివంటల పేరుతో సత్యవతిని వంటగదిలో మగ్గబెట్టింది. అదే అవకాశంగా తీసుకుని తల్లికొడుకులిద్దరూ సత్యవతిని ఆహుతి చేయబోయారు. తెలివి గల సత్యవతి కొంగంటుకోగానే బయటకొచ్చి పెద్ద కుండలో నీళ్ళు గుమ్మరించుకుంది. అట్నుంచటే ఆమె కన్నవారింటికి పరిగెత్తింది.

అమ్మ-నాన్నలను తోడ్కొని వచ్చింది. వాళ్ళు ఆగ్రహంగా ఏవేవో అన్నా అన్నింటినీ విని సత్యవతికి పిచ్చిపట్టిందనీ - అందుకనే అలా ప్రవర్తించిందని దబాయించేసింది పంతులమ్మ.

వాళ్ళూ తక్కువ తినలేదు. పోలీసు రిపోర్టు ఇస్తామన్నారు. దాంతో ఇరువర్గాలవారికీ భగ్గు మంది. మధ్యవర్తుల వల్ల తాత్కాలికంగా తగవు సమసినా మానసిక హింస సత్యవతికి తప్పలేదు.

నాకు చాలా దారుణంగా తోచింది. పంతుల మ్మపై విపరీతమైన ద్వేషం ఏర్పడింది. అందుకే తన్నులు మొదలెట్టాను. నన్నో మొండాపుగా జమకట్టిన పంతులమ్మ నన్నో సాయిబుకి అమ్మేసింది.

** ** ** ** **

పిస్తా, బాదం పప్పు వగైరాలు బొక్కి నేనిచ్చే పాలు త్రాగి కండలు పెంచేవాడు సాయిబు. నేను చిక్కని పాలు ఇవ్వాలని నాణ్యమైన దాణాలు పెడతాడు.

కానీ, నేను కోరుకున్న ఆహారం నాకు ప్రాప్తించలేదు. నాకా పరిసరాలలో ఎక్కడ యినా దొరక్కపోదాన్న నిరీక్షణలోనే గడు పుతున్నాను. నాకు దాని రుచి గురించి ఓ ముసలి ఆవు చెబుతుంటే చవులూరేవి. అది తింటే మంచి బలమంట. మంచి పాలు పడ తాయట. దానివల్ల యజమాని అభిమానానికి పాత్రులమవవచ్చుట. కానీ ఏదీ

సాయిబు బయటకు వదిలితే కదా! గుంజకు ఎంతకని వుండటం. కాళ్ళు గుంట్లు పట్టేవి.

ఒకసారి ఎవరూ లేని సమయాన కట్లు తెంపుకు పరిగెత్తాను. ఎంత వెతికినా నా లక్ష్యం నెరవేరలేదు. నీరసం క్రమ్మింది. తిరు గుముఖం పట్టాను.

ఆసరికే సాయిబుకి-ప్రక్కింటి బ్రాహ్మడికీ తగాదా మొదలైంది. సాయిబుకీ-బ్రాహ్మడికీ - మడి, ఆచారాల విషయంలో చుక్కెదురు. ఎవరు ఎలా ఏ విషయంలో ప్రసక్తి తెచ్చేవా రోగాని, వాదులాటకి అంతుండేదికాదు.

ఆరోజు తగువు ఏమిటయ్యా అంటే సాయిబు లేని సమయంలో గోడపై పిడ కలు పెట్ట వున్నాయట. అవి బ్రాహ్మడి పనేనని నానాకూతలూ కూశాడు. తనకేం తెలీదని బ్రాహ్మడి మొర.

అది మొదలు రెండు కుటుంబాల మధ్య రాజుకుంది.

వీథిలోవాళ్ళు వారించినా వినలేదు.

వాళ్ళ దూషణలో కులాలు, మతాలు చోటు చేసుకున్నాయి.

కులమత ప్రసక్తి రావటంతోటే ఆ వీథొక రణరంగమైంది.

నాకు అంతులేని భయం వేసింది.

కొంతకాలం తరువాత నా వునికి మరొక చోట -

** ** ** ** **

తర్వాతర్వాత నేను చాలా చోట్లకి మారాను.

నా అన్వేషణ ఫలించింది.

నా ఆహారం దొరక్కపోవటానికి కారణం నేను కనుగొన్నాను.

ఔను - ఈ ప్రపంచంలో కులాలకీ-కులాలకీ; మతాలకీ, మతాలకీ; పార్టీలకీ, పార్టీలకీ; కుటుంబాలకీ కుటుంబాలకీ; అత్తా, కోడళ్ళకీ, అన్నా తమ్ములకీ, భార్యా భర్తలకీ మధ్య వైషమ్యాలతో, ద్వేషాలతో, కుట్రలతో, కపి కార్పణ్యాలతో - నాక్కావలసినది వారి మధ్య రగిలిపోతోంది.

మరి నాకెలా లభ్యమౌతుంది?

మరల ప్రపంచశాంతి చేకూరాకనే నేను దాని రుచి చూడగలిగే అవకాశం.

ఉహు అది ఇప్పట్లో అసాధ్యం!

బహుశా - ఆ 'పచ్చగడ్డి' తినే భాగ్యం నాకిప్పట్లో కలగకపోవచ్చు!!

○

